

# నక్షత్ర దర్శనమ్

తనికెళ్ల భరణి

సౌందర్యలహరి ప్రచురణలు

# NAKSHATRA DARSANAM

© Tanikella Bharani

Printed on 14th July, 2010

*Cover Design :*
**Ramana G V**

*Book Design & Layout :*
**Giridhar A**
9704 244 344

*For Copies :*

**Navodaya Publishers**
Karl Marx Road,
Vijayawada - 520 002.

**Vishalandhra Publishing House**
Bank Street,
Hyderabad -1.

*Printed at :*
**Sri Sri Printers**
Vijayawada - 520 002
Cell : 9490634849

Price: Rs. 100/-
$ 10



ఎక్కడ చిక్కాలో...

ఎక్కడ చెక్కాలో....

ఎక్కడ మొక్కాలో....

ఎక్కడ నొక్కాలో

తెలిసిన మా బ్రహ్మానందానికి........

తనికెళ్ళ భరణి

# తారా విహారం

**మ**ంచి అభిరుచి...

మంచి హృదయం...

మంచి భావం...

మంచి భాష

కలబోస్తే...

భరణి కన్పిస్తాడు!!

భరణికి...

అందరిలోనూ గొప్పదనం చూడ్డం తెల్సు!

మంచి భాష వున్న అతనికి పాటా మాటా ఎలా నడపాలో బాగా తెల్సు!

భావ ప్రకటనలో మాధుర్యం.... ఆయన అభిమాన తారలకి మనల్నీ అభిమానులుగా మారుస్తుంది!

ఏ కళకైనా స్పందించీ, పులకించీ, పరవశించీ, పదిమందికీ వారి గొప్పదనం తెల్పాలన్న తహతహకి హృదయానువాదంగా ఇందులో రచనలూ – కవితలూ అనిపిస్తాయి కానీ... ఇవి రచనలూ కవితలూ అనలేం –

నిజం – ఇది భరణీ హృదయ స్పందనం –

మంచి అభిరుచిగల భరణి అప్పుడూ... అప్పుడూ... పదేళ్లుగా రాసిన అభిప్రాయాలూ, మారని అక్షరాలూ ఈ నక్షత్రాలు –

ఇవి రాసుకుని – దాచుకున్న ప్రేమలేఖలు... అంతే..!

– బ్నిం



## యన్.టి.ఆర్



మిన్ను విరిగి మీద పడ్డ
బెదరడు మన అన్న
తెలుగువాడి గౌరవాన్ని
చాటిన రామన్న !

రాముడిలా కనిపిస్తే
దణ్ణాలెట్టాలి !
కృష్ణుడిలా అనిపిస్తే
వెన్నలు పెట్టాలి !!

భీముడిలా తొడకొడితే
దడపుట్టాలి...
రావణుడై గర్జిస్తే
చెమటలు పట్టాలి !!

ఈశ్వరుడై దక్షయజ్ఞ
ధ్వంసం చేశాడు

విశ్వరూపమును చూపి
జగతిని బ్రోచాడు
పౌరాణిక పాత్రలన్ని
ఔపోసన పట్టడం
చారిత్రాత్మకాలతోటి
శ్రీకారం చుట్టడం !!

కృషీ – కసీ – కలిసినట్టి
మనిషి 'అడవి రాముడు'
గురితప్పక హిట్టు – కొట్టు
మేటి 'వేటగాడు'

తనే ముందు లేచి
భాస్కరుణ్ని లేపుతాడు
శశిని చూడకనే పడుకునే
పసిమనస్సువాడు !

మొండితనం – గుండెబలం
కలిగిన మొనగాడు !
అందుకే ఏడాదిలోన
చక్రం తిప్పేశాడు !!

ఒకటా రెండా మూడా
ఎన్ని మంచి పాత్రలు
ప్రతి పాత్రా హిట్టే గద
ఎన్ని జైత్రయాత్రలు !!

క్రమశిక్షణ మారుపేరు
యన్టీఆరు.....
తెలుగువారి అన్నగారు
యన్టీఆరు !!



# ఎస్వీఆర్



ఆయన నడుస్తోంటే
రారాజులా
కూర్చుంటే రావణాసురుల్లాగా
మందహాసం చేస్తోంటే
శ్రీనాథుడిలాగా
ఏ పాత్ర వేసినా
నటసార్వభౌముళ్ళాగా ఉంటారు
ఆయన తెరపట్టనంత నటుడూ
పసిపిల్లాడంటి మనిషి
ఆయన అనర్గళ వచోధార
ధవళేశ్వరం దాటిన గోదార్లా
ఆయన అసమాన నటనా వైదుష్యం
హిందూ మహాసముద్రంలా

ఆయన వ్యక్తిత్వం
వెండి ఉగ్గుగిన్నెలో చనుబాల్లా
అమృతం !!

తెలుగువాడు మాత్రమే
గర్వించదగ్గ మరో సంగతేమిటంటే
సామర్ల వెంకట రంగారావు నాయుడు
తమిళ్‌వాడికి తమిళవాడూ
తెలుగువాడికి తెలుగువాడూ
జకార్తాలో మాత్రం
కీచకుడు !
మహానటుడు !!
భారతీయుడు !!!



## నవ 'రసావిత్రి'



త్రికాలాలకి అతీతమైన
త్రివిక్రమ స్వరూపం
నటరాజుకి స్త్రీరూపం
సావిత్రి....
సావిత్రి కొంగు
నిర్మాతలకు బంగారం
హీరోలకి శృంగారం ....
ఆవిడ కన్యాశుల్కంలో నవ్వితే
మధురవాణే దంగై పోయింది !

మాయాబజార్‌లో
ఘటోత్కచుణ్ణి అనుకరిస్తే
రంగారావే కంగారు పడ్డాడు !!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=123**